The Department of Forensic Medicine and Toxicology at AIIMS Bibinagar has organized a workshop on virtual autopsy on 17th February 2023.

# వర్చువల్ మరణోత్తర పరీక్షలపై అవగాహన

**బీబీనగర్, న్యూస్‌టుడే:** ఆస్పత్రుల్లో వర్చువల్ శవపరీక్షలపై వైద్యులు, వైద్యవిద్యార్థులకు అవగాహన కల్పించాలని ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా పేర్కొన్నారు. శుక్రవారం బీబీనగర్ ఎయిమ్స్‌లోని ఫోరెన్సిక్ మెడిసిన్ టాక్సికాలజీ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన వర్చువల్ శవపరీక్షపై ఒక రోజు కార్యశాలను ప్రారంభించి మాట్లాడారు. వర్చువల్ శవపరీక్ష అనేది ఫోరెన్సిక్ మెడిసిన్ భవిష్యత్తు అని అన్నారు. న్యూదిల్లీలోని ఎయిమ్స్‌తో సమానంగా బీబీనగర్‌లో త్వరలో విర్టోప్సీ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. యూకే నుంచి వచ్చిన ముఖ్యఅతిథి డాక్టర్ హేమంత్‌నాయక్ కార్యశాలలో పాల్గొన్న వివిధ వైద్యులు చేసిన కేస్టడీస్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కార్యశాల ఆర్గనైజింగ్ ఛైర్మన్ డాక్టర్ ప్రజ్ఞేష్ పర్మార్, మెడికల్ పర్యవేక్షకుడు నీరజ్‌అగర్వాల్, డీన్ రాహుల్ నారంగ్, వైద్యులు శ్యామల, సంగీత పాల్గొన్నారు.



**కార్యశాలలో పాల్గొన్న ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా, కార్యశాల ఆర్గనైజింగ్ ఛైర్మన్ డాక్టర్ ప్రజ్ఞేష్ పర్మార్, మెడికల్ పర్యవేక్షకుడు నీరజ్‌అగర్వాల్**

*Source: Eenadu Daily Telugu News Paper 18-02-2023*